క్లుప్తంగా

ఆర్మూర్‌ను పరిశుభ్రంగా ఉంచాలి



ఆర్మూర్‌టౌన్: పారిశుధ్య కార్మికులు మున్సిపల్ పరిధిని పరిశుభ్రంగా ఉంచి ఆదర్శంగా నిలవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. పారిశుధ్య కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. వార్డుల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. అలాగే కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కమిషనర్ రాజు, మున్సిపల్ శానిటరీ ఎస్సై గజానంద్, పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, కార్మికులు తదితరులు ఉన్నారు.

పశువులకు టీకాలు



మాక్లూర్: మండలంలోని మదన్‌పల్లి, వడ్యాట్‌పల్లి గ్రామాల్లో బుధవారం మండల పశువైద్యాధికారులు ఉమా సహేర్, కిరణ్‌దేశ్‌పాండే ఆధ్వర్యంలో పశువైద్య సిబ్బంది ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. 520 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో వినీత, కల్యాణి, అహ్మద్‌పాషా, లక్ష్మి, సుధీర్, పుష్ప, మహేశ్వరి, పశువుల పెంపకందారులు పాల్గొన్నారు.

డీవీకే విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

వేల్పూర్/ బాల్కొండ: ఆర్మూర్‌లో ఈనెల 9న నిర్వహించే దుర్గంపూడి వెంకటకృష్ణ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా నాయకుడు అరవింద్ పిలుపునిచ్చారు. వేల్పూర్ మండలం లక్కోరలో డీవీకే విగ్రహావిష్కరణ కార్యక్రమ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీకేటీవీ బీడీ ప్యాకర్స్ గంగాధర్, అన్వర్, సాయన్న, ఆనంద్, రమేశ్, ఎడ్డన్న, జగదీశ్వర్, బుచ్చిరాములు, పద్మ, కావేరి, మనీషా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీపీఐ ఎల్ నాయకుడు డీవీకే విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న, నాయకులు అరవింద్, శ్రీనివాస్, ముఖేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు సన్మానం



ఆర్మూర్‌టౌన్: డీఈవోగా నూతన బాధ్యతలు చేపట్టిన అశోక్‌ను జిల్లా కేంద్రంలో ఆర్మూర్ ఉపాధ్యాయులు సాత్‌పుతే గణేశ్ గౌరవ్, సాత్‌పుతే రోషిత్ గౌరవ్ మర్యాదపూర్వకంగా కలిసి బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీల్ తదితరులు ఉన్నారు.

కల్లెడిలో ఆయుర్వేద వైద్య శిబిరం

మాక్లూర్: మండలంలోని కల్లెడిలో ఆయుర్వేద వైద్యుడు రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు చికిత్స అందించారు. ప్రధానంగా మోకాళ్ల నొప్పులు, శ్వాసకోశ వ్యాధులతో పాటు కొన్ని దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్సలు చేశారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ నీరజ, మహేశ్, ఆరోగ్య విస్తర్ణ అధికారి ప్రవీణ్‌రెడ్డి, కాలనీవాసులు శ్రీలత, సుదర్శన్‌గౌడ్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో బీజేపీ దళిత మోర్చా జిల్లా పార్లమెంట్ కన్వీనర్ నల్లరాజారాం అనారోగ్యానికి గురయ్యారు. కాగా బీజేపీ నాయకులు తమ వంతుగా ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో జెస్సు అనిల్, పులి యుగేందర్, దొండడిప్రకాశ్, మిర్యాల్కర్ కిరణ్, కలిగోట ప్రశాంత్, నరేశ్, ఉదయ్‌గౌడ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



బోధన్‌రూరల్: మండలంలోని పెగడపల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఈవో నాగయ్య బుధవారం పరిశీలించారు. ఉపాధ్యాయుల తరగతి బోధనను పరిశీలించి విద్యార్థులు పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎంఈవో వెంట హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

- గ్రామాల్లో ప్రారంభమైన సామాజిక సమగ్ర సర్వే
- సరైన వివరాలు అందించాలి
- సర్వేల్లో పలువురు అధికారులు



ఆర్మూర్‌లో సర్వేను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య



పచ్చలనడ్కుడలో వివరాలు సేకరిస్తున్న అధికారులు

ఆర్మూర్‌టౌన్/ బోధన్‌టౌన్/ బాల్కొండ/ మాక్లూర్/ వేల్పూర్/ కమ్మర్‌పల్లి/ రుద్రూర్/ బోధన్ రూరల్/ రెంజల్/ నందిపేట/ వర్ని: ప్రజా శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక సమగ్ర సర్వే ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో బుధవారం ప్రారంభమైంది. సర్వే కోసం ఇంటింటికి వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య కోరారు. ఆర్మూర్ పట్టణంలో సమగ్ర సర్వేను మున్సిపల్ కమిషనర్ రాజుతో కలిసి ప్రారంభించారు. సర్వేలో అధికారులకు సరైన వివరాలు అందించాలన్నారు. బోధన్‌లో సర్వేలో భాగంగా 38 వార్డులో సిబ్బంది ఇళ్లకు అంటించే స్టిక్కర్ల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని గ్రామాల్లో సమగ్ర ఇంటింటి సర్వేను అధికారులు ప్రారంభించారు. మాక్లూర్ మండలంలోని కొత్తపల్లి, గుంజ్లి, చిక్లి గ్రామాల్లో ప్రత్యేక అధికారి ముత్తెన్న, ఎంపీవో శ్రీనివాస్ ఇంటింటికి వెళ్లి సర్వే ముందస్తుగా చేపట్టిన చర్యలను పరిశీలించారు. వేల్పూర్ మండలంలోని 18 గ్రామాల్లో సర్వేను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో సర్వే చేపట్టే ఎన్యుమరేటర్లకు సర్వే మెటీరియల్‌ను ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య, అధికారులు పంపిణీ చేశారు. కోటగిరి మండలంలోని ఎత్తొండ, కోటగిరి గ్రామాల్లో మండల స్పెషల్ ఆఫీసర్ వీరస్వామి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. బోధన్ మండలంలోని పెంటకుర్దు క్యాంప్ జీపీలో సర్వేను ఎంపీడీవో బాలగంగాధర్, ఎంపీవో మధుకర్ పరిశీలించారు. ఎడపల్లి మండల కేంద్రంలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లను అతికించారు. రెంజల్ మండలంలో ఇంటింటి సర్వేను ఎన్యుమరేటర్లు ప్రారంభించగా ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో రఫీయొద్దీన్ గ్రామాల్లో పర్యటించి సర్వేను పరిశీలించారు. నందిపేటలో తహసీల్దార్ ఆనంద్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాసరావు సర్వేను ప్రారంభించారు. వర్ని మండలంలోని వివిధ గ్రామాల్లో చేపడుతున్న సర్వేను మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్, జడ్పీ సీఈవో ఉష పరిశీలించారు.



బాల్కొండ: నాగాపూర్‌లో..



గుంజ్లిలో సర్వేను పరిశీలిస్తున్న అధికారులు



పెంటకుర్దు క్యాంప్ జీపీలో..



కమ్మర్‌పల్లిలో ఎన్యుమరేటర్లకు మెటీరియల్ అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్, అధికారులు



కోటగిరిలో సర్వేను పరిశీలిస్తున్న అధికారులు



వర్నిలో వివరాలు సేకరిస్తున్న అధికారులు



నందిపేటలో..



సాటాపూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న అధికారులు



ఎడపల్లిలో..

మోస్రా హైస్కూల్‌ను తనిఖీ చేసిన డీఈవో



విద్యార్థుల ప్రగతిని పరిశీలిస్తున్న డీఈవో అశోక్

వర్ని: మోస్రా మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలను డీఈవో అశోక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 9, 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి తెలుగు, గణితం పాఠాలను బోధించారు. అనంతరం వారి సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. డీపీఈబీ సెక్రెటరీ సీతయ్య, ఎంఈవో నాగనాథ్, హెచ్ఎం బాలాజీరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆర్డీవోకు వినతి



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆర్మూర్ డివిజన్ యూనియన్ సభ్యులు బుధవారం తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్డీవో రాజాగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయన్న, బాబాగౌడ్, నారాయణ్‌గౌడ్, గంగారా పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



బోదేపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ రాజేశ్వర్



ఉప్లూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ దేవేందర్

బాల్కొండ/ కమ్మర్‌పల్లి: బాల్కొండ మండలంలోని బోదేపల్లిలో ఫార్మర్ కో–ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ నాగులపల్లి రాజేశ్వర్ బుధవారం ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బద్దం లావణ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు. కమ్మర్‌పల్లి మండలంలోని ఉప్లూర్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ రేగుంట దేవేందర్ ప్రారంభించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఏఈవో రమేశ్, సీఈవో శంకర్, నాయకులు అవారి సత్యం, బోనగిరి లక్ష్మణ్, అవారి మురళి, సుంకరి విజయ్‌కుమార్, తక్కూరి దేవేందర్ పాల్గొన్నారు.

వరి సాగుపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న సభ్యులు

పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం తక్కువ నీటితో వరి సాగు చేసే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. సీడ్ కమ్ ఫెర్టి డ్రిల్‌తో వరి సాగు చేస్తే నీటితో పాటు సమయం ఆదా అవుతుందన్నారు. అలాగే కూలీల కొరత అధిగమించవచ్చని అన్నారు. దీంతో పాటు యంత్రంతో వరుస క్రమంలో విత్తనాలు విత్తుకోవడం వల్ల గాలి, వెలుతురు బాగా తగిలి చీడ పీడల సమస్య తగ్గుతుందన్నారు.కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి ఓంకార్ సనూత్న, సొసైటీ చైర్మన్ పెంట భోజారెడ్డి, మాజీ చైర్మన్ నచ్చు చిన్నారెడ్డి, వీడీసీ సభ్యులు రాజా బాబు, పెద్దకాపు రవీందర్, మోహన్, అల్లూరి హన్మాండ్లు, సత్యపాల్, రాజు, దయాకర్, నచ్చు గంగారెడ్డి, రమేశ్, అల్లూరి నాగరాజు, నగేశ్, గురుడు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



బోధన్‌టౌన్: సైబర్ నేరాలపై యువత అవగాహన కలిగి ఉండాలని పట్టణ సీఐ వెంకట నారాయణ అన్నారు. బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఉషోదయ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉషోదయ విద్యాసంస్థల డైరెక్టర్ సూర్యప్రకాశ్, ఏఎస్సై చిరంజీవులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

నవీపేట: శాకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పిరమిడ్ స్పిరిచ్వల్ సొసైటీ ఆఫ్ ఇండియా(పీఎస్ఎస్ఎం) హైదరాబాద్ బాధ్యులు ధ్యానరత్న మిట్ట మనోహర్ అన్నారు. మండలంలోని నారాయణ్‌పూర్‌లో పీఎస్ఎస్ఎం వ్యవస్థాపకులు సుభాష్‌పత్రీజీ జన్మదిన వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ శాకాహారం, ధ్యానం, పిరమిడ్ విశిష్టతలను భక్తులకు వివరించారు. సాయికృష్ణారెడ్డి, భూలక్ష్మిదంపతులు, దయానంద, లక్ష్మణ్, మోనాజీ, భాస్కర్‌రావు, రజిత, సంజీవ్, లలిత తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లి శివారులో పంట పొలాల వద్ద సద్దన్నం తింటున్న కూలీలు



కూలీల సహపంక్తి భోజనం

పొద్దంత పంట చేనులో పని చేస్తూ ఆకలి సమయానికి పంట పొలాల వద్ద తినే సద్దన్నం సందడే వేరాయా అంటున్నారు వ్యవసాయ కూలీలు. బుధవారం ముప్కాల్ మండలం వేంపల్లి వద్ద పంట పొలాల్లో పని చేసే కూలీలందరూ ఒకే చోట చేరి భోజనం చేస్తుండగా 'సాక్షి' క్లిక్ మనిపించింది. – బాల్కొండ

క్రీడా సమాచారం

■ **రాష్ట్ర స్థాయి హ్యాండ్ పోటీలకు ఆలూర్ విద్యార్థులు**



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం నరేందర్

పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మిత్రేష్, అనిత రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ రాజేశ్ బుధవారం తెలిపారు. ఆలూర్ మండలం కల్లెడలో ఇటీవల నిర్వహించిన అండర్–14 ఉమ్మడి జిల్లా బాలబాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో ఆలూర్ విద్యార్థులు అద్భుత ప్రతిభతో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలో ఈ నెల 8 నుంచి నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల హెచ్ఎం నరేందర్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ **రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ**



రమ్యను అభినందిస్తున్న హెచ్ఎం

పెర్కిట్: కామారెడ్డి జిల్లాలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ఆలూర్ మండలం మిర్దాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన రమ్య ప్రతిభ కనబరిచినట్లు హెచ్ఎం కుంట శ్రీనివాస్ రెడ్డి బుధవారం తెలిపారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 68వ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలవడానికి రమ్య కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమ్యను హెచ్ఎంతో పాటు పీఈటీ సుజాత అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ **రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక**



జి.శ్రీజ

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జి శ్రీజ అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైంది. మంగళవారం తిర్మన్‌పల్లిలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో శ్రీజ ఉత్తమ ప్రతిభ ప్రదర్శించడంతో జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పీడీ రమేశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ నెల 8,9,10 తేదీలలో నిర్మల్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరఫున పాల్గొంటుందని వివరించారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీజను ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నస్రీన్ బేగం, వీడీసీ అధ్యక్షుడు సాయన్న పాల్గొన్నారు.

■ **రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మోతె విద్యార్థి..**



విద్యార్థినిని అభినందినస్తున్న ఉపాధ్యాయులు

వేల్పూర్: మండలంలోని మోతె హైస్కూలు విద్యార్థి ఎ కీర్తన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు స్కూలు ఫిజికల్ డైరెక్టర్ సురేశ్‌కుమార్ తెలిపారు. ఈనెల 7 నుంచి 9 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కీర్తనను హెచ్ఎం గణేశ్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేందర్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	సింగం అగైన్ (హిందీ) -1.00 7.35 భూల్ భూలయ్య-3 (హిందీ) - 4.10 10.45
స్క్రీన్-2 –	లక్కీ భాస్కర్(తెలుగు) -9.45 1.00 4.15 7.30 10.45
స్క్రీన్-3 –	అమరన్ (తెలుగు) -12.00 2.30 7.00 10.30
స్క్రీన్-4 –	క (తెలుగు) - 11.50 3.05 9.45 శ్రీమురళి బఘీర (తెలుగు) - 6.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లక్కీ భాస్కర్ (తెలుగు)-10.40, 1.35, 4.35, 7.30, 10.30
స్క్రీన్-2	సింగం అగైన్(హిందీ)-10.35,7.30 క - (తెలుగు) - 01.40 అమరన్ - (తెలుగు) - 4.30 భూల్ భూలయ్యా-3(హిందీ)-10.50
స్క్రీన్-3	అమరన్ - (తెలుగు) - 10.10, 1.20, 10.30 భూల్ భూలయ్యా-3(హిందీ)-4.40 క - (తెలుగు) - 7.30 అమరన్(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	భూల్ భూలయ్యా (హిందీ)-9.35 4.10 సంగెం అగేన్(హిందీ)-1.00, 7.35,10.45
స్క్రీన్-2	సింగం అగైన్ (హిందీ)-9.25 క(తెలుగు)-12.35,7.15 శ్రీ మురళి బఘీర(తెలుగు)-3.50 భూల్ భూలయ్యా(హిందీ)-10.30
స్క్రీన్-3	బఘీర - (తెలుగు)- 12.10, 3.35, 7.00, 10.25
స్క్రీన్ -4	అమరన్(తెలుగు)-9.50 1.20 7.25 10.55 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్(ఇంగ్లీష్)-4.50
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,300	వెండి(కిలో)	99,000
22 క్యారెట్స్	75,017		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

సంక్షిప్తం

హెగ్డోలిలో సన్‌ఫ్లవర్ విత్తనాల పంపిణీ



రుద్రూర్: పోతంగల్ మండలం హెగ్డోలి రైతు వేదికలో బుధవారం జాతీయ ఆహార భద్రత పథకం కింద సన్‌ఫ్లవర్ విత్తనాలు రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. డిస్ట్రిక్ట్ కన్సల్టెంట్ ఆఫీసర్ నజీముద్దీన్ స్థానిక నాయకులతో కలిసి రైతులకు అందజేశారు. కార్యక్రమంలో కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హన్మంతు, మాజీ జెడ్పీటీసీ పుప్పాల శంకర్, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు, క్లస్టర్ ఇన్‌చార్జి శంకర్, ఎంఈవో సుప్రియ, రైతులు అర్జున్‌రావు, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలి

రుద్రూర్: విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. కోటగిరి మండలం ఎత్తొండలో బుధవారం పీడీఎస్‌యూ వ్యవస్థాపకుడు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ వర్ధంతి సభ నిర్వహించారు. పీడీఎస్‌యూ విప్లవ విద్యార్థి ఉద్యమంలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, జార్జి రెడ్డి, శ్రీపాద శ్రీహరి పలువురు అమరులయ్యారని అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో శంకర్, ఎం నరేందర్, డాక్టర్ కర్క గణేశ్, బి మల్లేశ్, మౌనిక, అంబిక, భూమిక, గౌతం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



బోధన్‌టౌన్: జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడాలి కిశోర్‌కుమార్ అన్నారు. బోధన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని 36 పాఠశాలల, కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు తనను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ నెల 8న జిల్లా కేంద్రంలో ట్రస్మా జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఉంటుందని ప్రైవేట్ పాఠశాల, కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. సమావేశంలో ముస్త్యాల హరికృష్ణ, మంతె సురేశ్, శ్రీనివాస్‌రావు, రాజు, సిరిగిరి దిగంబర్‌రావు, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.